01ATP08FF_01ATP08FF.qxd 08-03-2023 PM 11:31 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 09 మార్చి 2023 పేజీలు : 04

ఆదిశేషుని వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన వసంతపు వల్లభుడు

శేష వాహనంపై విహరించిన శ్రీ మహావిష్ణువు

కదిరి టౌన్, మార్చి 8 ప్రభాతవార్త

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీమత్ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీదేవి భూదేవి సమేతుడైన వసంత వల్లభుడు ఆదిశేషుని వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం యాగ శాలలో స్వామివారి నిత్య కైంకర్యములు, మహా మంగళ హారతులు, మహానివేదన, మహానైవేద్యాలతో నిత్య పూజలు ముగించుకున్న శ్రీహరిని, వేద పండితులు, ప్రధాన అర్చకులు, ఆలయ చైర్మన్ జరిపిటి గోపాలకృష్ణ, ఈఓ పట్టెం గురు ప్రసాద్‌లు శ్రీహరిని శేష వాహనంపై ఆశీనులను చేశారు. అఖిలాండ కోటిని తన భుజస్కందాలపై మోస్తున్న ఆది శేషుడు పాల సముద్రంలో నివాసం ఉండే శ్రీ మహావిష్ణువును శ్రీదేవి భూదేవిలను తన భుజస్కందాలపై మోస్తూ ఆ శ్రీహరి సేవకు పాత్రులుగా ఉన్నట్లు పురాణగాథలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలోనే బుధవారం శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీ మహావిష్ణువు, ఆదిశేషుని వాహనంపై తిరుమాడ వీధులలో వివహరించారు. భక్తులకు దర్శనం ఇచ్చారు. బ్రహ్మోత్సవాలలో అత్యంత ప్రాముఖ్యత గల శేష వాహనంపై శ్రీహరి ఊరేగడం ఎంతో ప్రాముఖత సంతరించుకుంది. నరసంహస్వామిని కావులు, భక్తులు, మహిళలు స్వామివారిని విశేషంగా దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ఆది శేషుని వాహనం సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సిబ్బంది రాజారెడ్డి, రమేష్, రాజేష్, భరత్ తదితరులు చర్యలు తీసుకున్నారు.

ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తా

పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి యం.వి. రామచంద్రారెడ్డి

అనంతపురం, మార్చి 8 ప్రభాతవార్త : పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీఅభ్యర్థి యం.వి రామచంద్రారెడ్డి ప్రచా రంలో జోరు పెంచారు.. ఈ సందర్భంగా యం.వి రామచంద్రారెడ్డితో చిట్ చాట్.. **ప్రశ్న:** యం.వి రామచం ద్రారెడ్డి గారు ప్రచారం ఎలా సాగుతోంది ? **సమాధానం :** ఉమ్మడి కర్నూలు కడప అనంతపురం జిల్లాలలో ఇప్పటికే రెండు దఫాలుగా ప్రచారాన్ని పూర్తి చేశాను. ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయులను నేరుగా కలిసి మొదటి ప్రాధాన్యత ఓటును తనకు వేయాలని అభ్యర్థించాను. నా ప్రచారము జోరుగా సాగుతోంది అనడానికి నాకు వస్తున్నటువంటి మద్దతే సమాధానం.. **ప్రశ్న:** మీ విజయ అవకాశాలు ఎంతవరకు ఉన్నాయి? **సమాధానం:** 100% విజయ అవకాశాలు ఉ న్నాయి. మొదటి ప్రాధాన్యత ఓటుతోనే విజయం సాధిస్తానన్న నమ్మకం మాకు ఉంది.. **ప్రశ్న:** అపుస్మా లీడర్ గా ఉన్న మీరు శాసనమండలికి పోటీ చేయాలని ఎందుకు అనుకున్నారు? **సమాధానం:** ప్రైవేటు విద్యారంగంలో 30 సంవత్సరా లుగా ఉన్న నేను అపుస్మ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో అపుస్మాతో పాటు ఇతర ప్రైవేట్ యాజ మాన్య సంఘాల నేతలతో పాటు 36 ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘాలు నన్ను శాసనమండలికి పోటీ చేయ మని ఏకగ్రీవంగా తీర్మానం చేయడంతో పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో నిలిచాను. **ప్రశ్న:** ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మీ వద్ద ఉన్న అజెండా ఏంటి ? **సమాధానం:** నిన్ననే రాష్ట్ర ప్రభుత్వం దాదాపుగా బకాయిలు ఉన్న డీఎల కోసం మూడు వేల కోట్లు త్వరలోనే చెల్లిస్తామని ప్రకటించింది.. ప్రచారంలో నా దృష్టికి వచ్చినటువంటి బకాయిలు డిఏలు లోన్స్ కాంట్రాక్టు లెక్చరర్ల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ప్రభు త్వానికి ఉపాధ్యాయులకు మధ్య స్నేహపూర్వక వాతావరణం ఉండాలని చెప్పి ఒప్పించడం జరిగింది. **ప్రశ్న:** శాసన మండలి ఎన్నికలలో గెలవటానికి ఉపాధ్యాయులను ప్రలోభాలకు కృషి చేస్తున్నారని మీ పైన అభియోగం ఉంది మీ సమాధానం.. **సమాధానం:** ఇది ముమ్మాటికి నా మీద బురదజల్లే ప్రయత్నం నేను ఉపాధ్యాయులను ఎలాంటి ప్రలో భాలకు గురి చేయడం లేదు గతంలో నేను చేసిన సేవా కార్యక్రమాల వల్ల ప్రైవేటు విద్యావ్యవస్థలో ఉన్న అన్ని సెక్టార్లు 36 ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘాలు ఒక వ్యవస్థ కలిగినటువంటి నన్ను గెలిపించాలని భావిస్తున్నారు ప్రభు త్వంతో మంచి సంబంధాలు కలిగి నేను శాసనమండలిలో అడుగుపెడితే ప్రయోజనకరంగా ఉంటుందని వారందరూ సం పూర్ణ మద్దతును నాకు తెలియజేస్తున్నారు.. వారందరికీ నా తరపున ప్రత్యేక ధన్యవాదాలు.

రసవత్తరంగా పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు

- పోటాపోటీగా వైసీపీ.. టీడీపీ నేతల ప్రచారాలు - ధీటుగా పిడిఎఫ్ అభ్యర్థి - దడపుట్టిస్తున్న కొందరు ఇండిపెండెంట్ అభ్యర్థులు

వెన్నపూస రవీంద్రారెడ్డి

రాంగోపాల్‌రెడ్డి

పోతుల నాగరాజు

బోరంపల్లి ఆంజినేయులు

కమ్మూరి నాగరాజు

అనంతపురం, మార్చి 8 ప్రభాతవార్త బ్యూరో

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు రసవత్తరంగా మారాయి. అనంతపురం, కడప, కర్నూలు ఉమ్మడి జిల్లాల ఓటర్లతో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి అభ్యర్థులు నువ్వా నేనా అన్న రీతిలో పోటీ పడుతున్నారు. ఈ నెల 13వ తేదిన పోలింగ్ ఉన్న నేపథ్యంలో ఎని న్నికల గడువు సమీపిస్తున్నందున అభ్యర్థులు తమ ప్రచారాన్ని ఉధృతం చేశాయి. పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ స్థానానికి 49 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ప్రధానంగా టీడీపీ వైసీపీ అభ్యర్థులు నువ్వా నేనా అన్న రీతిలో పోటీ పడుతుంటే.. పిడిఎఫ్ అభ్యర్థి కూడా తనదైన శైలిలో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మరో ఇద్దరు ముగ్గురు ఇండిపెండెంట్ అభ్యర్థులు ఎమ్మెల్సీ స్థానానికి నువ్వా నేనా అన్న రీతిలో ప్రధాన పార్టీల అభ్యర్థులకు గట్టి పోటీ నిస్తున్నారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో 3,30,124 ఓటర్లు ఉన్నారు. ఇందులో అనంతపురం జిల్లాలో పురుషులు 45,659 మంది, మహిళలు 22,672 మంది. శ్రీ సత్యసాయి జిల్లాలో పురుషులు 29,686 మంది, మహిళలు 13,620 మంది ఉన్నారు. అదే విధంగా వైఎస్ఆర్ జిల్లాలో పురుషులు 52,246 మంది, మహిళలు 29,063 మంది, అన్నమయ్య జిల్లాలో పురుషులు 14,014 మంది, మహిళలు 6574 మంది ఉన్నారు. కర్నూలు జిల్లాలో పురుషులు 42,040 మంది, మహిళా ఓటర్లు 19,592 మంది, నంద్యాల జిల్లాలో పురుష ఓటర్లు 38,690 మంది, మహిళలు 16,230 మంది ఉన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఒకవైపు రాజకీయ పార్టీలు, ఇండిపెండెంట్ అభ్యర్థులు ప్రచారం ముమ్మరం చేస్తుండగా మరోవైపు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో పోలింగ్‌కు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పోలీసు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి వైసీపీ తరుపున వెన్న పూస రవీంద్రారెడ్డి, టిడిపి తరుపున భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, పిడిఎఫ్ తరుపున పోతుల నాగరాజు పోటీపడుతున్నారు. ఇండిపెండెంట్‌లలో భోరంపల్లి ఆంజినేయులు, కమ్మూరి నాగరాజు అలియాజ్ బోయ నాగేంద్ర, పట్టుపోగుల పవన్‌కుమార్ తదితరులు గట్టిగా ఎమ్మెల్సీ స్థానం కోసం పోటీ పడుతున్నారు. వీరితోపాటు మరికొందరు ఇండిపెండెంట్ అభ్యర్థులు ప్రచార పర్వంలో ఉన్నారు.

తనదైన శైలిలో వెన్నపూస రవీంద్రారెడ్డి ప్రచారం :

వైసీపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన వెన్నపూస రవీంద్రారెడ్డి గతంలో 2014 నుంచి 2018 వరకు జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్‌గా పని చేశారు. అప్పటోల టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉండేది. తక్కువ మంది సభ్యులతో కాంగ్రెస్ తరుపున ప్రజా సమస్యలపై జిల్లా పరిషత్ సమావేశాల్లో గట్టిగా తన గళం విప్పాడని పేరుంది. మాజీ ఎన్జీఓ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డికి రవీంద్రారెడ్డి కుమారుడు అవుతారు. ఎన్జీఓ సంఘాలతో గోపాల్‌రెడ్డికి ఉన్న సాన్నిహిత్యం తమ గెలుపుకు ఉపయోగపడుతుందని రవీంద్రారెడ్డి భావిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు కోసం వెన్నపూస రవీంద్రారెడ్డి విస్తృతంగా పర్యటిస్తున్నాడు. ఇదే సమయంలో రాష్ట్రప్రభుత్వంకూడా వైసీపీ అభ్యర్థి గెలవాలన్న పట్టుదలతో వైసీపీ జోనల్ ఇన్‌చార్జ్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించింది. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎమ్మెల్యేలు, ఇతర జిల్లా నేతలతో మూడు జిల్లాల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుకు గట్టిగా పని చేయాల్సిందేనని రెండు మూడు సార్లు పర్యటించి చెప్పడంతో వైసీపీలోని ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు జోరుగాప్రచారం నిర్వహిస్తున్నారు. తమ ఎన్నికలప్రచారం అన్నట్లు కొందరు వైసీపీ ఎమ్మెల్యేలు తిరుగుతున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలతోపాటు పెద్దఎత్తున సచివాలయాల ఉద్యోగులను, వాలెంటీర్ల నియామకం, పోలీస్‌రిక్రూట్ మెంట్ తదితర కారణాల వల్ల తాము మిగతా 4లో...

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

అనంతపురం న్యూటౌన్, మార్చి 8 ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజీ డ్రామా హాల్‌లో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఐసిడిఎస్ పిడి డా.బిఎన్ శ్రీదేవి అధ్యక్షత వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళా దినోత్సవాలలో పురుషులను కూడా భాగస్వాములను చేయాలన్నారు. లింగ సమానత్వం అన్నది మన ఇంటిలోనే మొదలవ్వాలని, పిల్లల పెంపకంలో అసమానతలు చూడరాదన్నారు. ఈ కార్యక్రమంలో డిడి మత్స్యశాఖ, బిసి వెల్ఫేర్ డిడి, జిల్లా ఉపాధి కల్పనాధికారిణి, మున్సిపల్ కమిషనర్ అనంతపురం, కన్వీనర్ బిసి రెసిడెన్షియల్ స్కూల్స్, అదనపు జిల్లా వైద్యాధికారిణి జిసిడిఓ, పిపి మెప్మా సిడిపిఓలు, డివి సెల్, ఐసిడిఎస్, ఎస్ఎఎ, ఓఎస్‌సి సిబ్బంది, సూపర్‌వైజర్లు, అంగన్వాడి వర్కర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

పెట్టుబడులు రావడం జగనన్న ఘనతే

-ప్రభుత్వ విద్య సలహాదారుడు ఆలూరు సాంబశివారెడ్డి

మాట్లాడుతున్న ఆలూరు సాంబశివారెడ్డి

యల్లనూరు, మార్చి 8 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మన ముఖ్యమంత్రి జగనన్న సారథ్యంలో సంక్షేమ విప్లవం కొనసాగుతోందని ప్రభుత్వ విద్య సలహాదారుడు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మాజీ సర్పంచు కొత్తమిద్దె ఓబులేసు నివాసంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13వ తేదీన ఎంఎల్‌సి ఎన్నికల్లో బరిలో వున్న వైకాపా ఎంఎల్‌సి అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని యువతకు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తీరు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. జగనన్న నాయకత్వంలో రాష్ట్రంలో విప్లవం కొనసాగుతోందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఆలోచించే ప్రభుత్వం తమదన్నారు. పెట్టుబడుల సదస్సులో రాష్ట్రంలో ఇటీవల నిర్వహించిన నేపథ్యంలో విశేష స్పందన వచ్చిందన్నారు. పెద్దఎత్తున పరిశ్రమల రాకతో ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. దీంతో రాష్ట్రం సుభిక్షంగా వుంటుందని ఆయన తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ అశోక్‌కుమార్‌రెడ్డి, సచివాలయం మండల కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, సర్పంచులు పెద్దఓబులమ్మ, రామాంజులరెడ్డి, వైకాపా నాయకులు నాగార్జునరెడ్డి, బాలవెంకటరెడ్డి, నాగలింగేశ్వర్‌రెడ్డి, పురుషోత్తంనాయుడు, శ్రీనివాసులరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, పెద్దిరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యావంతులు చైతన్యమై

జగన్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం నేర్పండి

- భూమిరెడ్డిని గెలిపించాలని పట్టభద్రులను కోరిన పెరుమాళ్ళ

భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరుతున్న పెరుమాళ్ళ

పామిడి, మార్చి 08 ప్రభాతవార్త

విద్యావంతులు చైతన్యమై ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులకు మొదటి ప్రధాన్యత ఓటు వేసి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణపాఠం నేర్పాలని టిడిపి నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని పట్టభద్రులను బుధవారం కలిసిన పెరుమాళ్ళ జీవానందరెడ్డి టిడిపి పశ్చిమ రాయలసీమ పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యదిక మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి పాటుపడాలని అభ్యర్థించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో నిరుద్యోగులకు తీరని అన్యాయం జరిగిందని ఆరోపించారు. భవిష్యత్తు టిడిపిదేనని చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడుతారని తెలియజేస్తూ రాయలసీమ ప్రాంతానికి చెందిన అన్నివర్గాల సమస్యలపై టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అపార అనుభవాన్ని ఘడించారని అందువల్ల విద్యావంతులు చైతన్యమై ఆయనను గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని పెరుమాళ్ళ జీవానందరెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, రూరల్ కన్వీనర్ ముసలిరెడ్డి, కొట్టం మాలిక్, సోమనాథరెడ్డి, జిలాన్, శ్రీనివాసులు, బాషా, చాంద్, షేక్షావలి, బొల్లు చంద్రశేఖర్‌రెడ్డి, కుమార్, తిమ్మప్ప, శివ, సుంకప్ప, మారుతీరెడ్డి, శ్రీరాములు, లక్ష్మీకాంత్‌రెడ్డి, టీస్టాల్ మున్నా, హరీష్, రామలింగారెడ్డి, విజయభాస్కర్‌నాయుడు, మంజూనాథ్, మహబూబ్‌బాషా, సంజీవరాయుడు, రసూల్, పట్రా శ్రీనివాసులు, శ్రీరాంరెడ్డి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీ బాలాజీ విద్యా సంస్థలో

ఘనంగా మహిళా దినోత్సవం

మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం, మార్చి 8 ప్రభాతవార్త బ్యూరో

స్థానిక రుద్రం పేట, అనంతపురం శ్రీ బాలాజీ విద్యా సంస్థలకు చెందిన పివికెకె ఇంజినీరింగ్ కళాశాల, బాలాజీ ఫార్మసీ, ఎంబిఎ కళాశాల, శ్రీకృష్ణదేవ రాయ వ్యవసాయ కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలకు ముఖ్య అతిథులుగా ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్, డాక్టర్ రెబెల్‌గర్ల్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, ఏపి సమగ్ర శిక్ష కె.అన్నపూర్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రెజరర్ పల్లె సింధూర మాట్లాడుతూ.. ముందుగా అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కె.అన్నపూర్ణ మాట్లాడుతూ.. మహిళారక్షణ కోసం ఏర్పాటు చేసిన షీటీంస్, సమర్థవంతంగా పని చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ డా.బండి రమేష్‌బాబు, డా.శ్రీధర్, డా.సుబ్బారావు, డా.రవీంద్రనాథ్‌రెడ్డి, మహిళా సాధికార విభాగ అధికారి దీపిక, విద్యార్థులు పాల్గొన్నారు.

719 గ్రామాల్లో అంతర్జాతీయ

మహిళా దినోత్సవ వేడుకలు జరుపుతున్న ఆర్డిటి

- మార్చి 3 నుంచి 24 వరకు 719 గ్రామాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

- వేడుకల్లో భాగంగా నిర్వహించే కార్యకలాపాల్లో 56,016కు మించి పాల్గొన్న మహిళలు

సదస్సులో మాట్లాడుతున్న ఆర్‌డిటి మహిళా డైరెక్టర్ విశాల ఫెర్రర్, మహిళ దినోత్సవం సందర్భంగా ప్రదర్శన నిర్వహిస్తున్న మహిళలు

అనంతపురం, మార్చి 8 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో 38 ప్రాంతాల్లోని 719 గ్రామాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఆర్డిటి నిర్వహిస్తోంది. మార్చి 3న ప్రారంభమైన ఈ వేడుకలు మార్చి 24 వరకు జరుగుతాయి. ఈ వేడుకల్లో భాగంగా కష్ట పరిస్థితులను ఎదుర్కొని కూడా, ఆదాయ పెంపుదల కార్యక్రమాల్లో, తమ అనుదిన జీవితాల్లో రాణించిన వివిధ మహిళలను సంస్థ అభినందిస్తోంది. స్వయం సహాయక బృందాల, గ్రామస్తుల సారథ్యంలో, బహిరంగ ప్రదర్శనలు, చర్చలు,మహిళలకు సంబంధజంచిన వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కేవలం మహిళా దినోత్సవాల్లో మాత్రమే కాక, జీవితకాలమంతటా మహిళలను గౌరవించి, అందరినీ సమానంగా చూడటం ద్వారా, బాధ్యతా యుతంగా ప్రవర్తించమని అందరినీ ఈ మహిళా దినోత్సవ వేడుకలు ప్రబలంగా కోరుతున్నాయి. తమను, పరిసరాలను అందరూ చూసి నేర్చుకునే విధంగా ఆదర్శప్రాయంగా ఉండాలని ప్రబోధిస్తున్నాయి. చోళ సముద్రంలో జరిగిన వేడుకల్లో తన సందేశమిస్తూ, మహిళా సాధికారత సంచాలకులు (డైరెక్టర్) విశాల ఫెర్రర్, చుట9ఙ్ఞ ఉన్న మహిళలను బలపరిచే సామర్థ్యం మనలో ప్రతి ఒక్కరికీ ఉంది. వారి ఆశలను, కలలనూ మనం వాస్తవంగా మార్చాలి. అందుకే, ఒక మహిళ సాధికారతతో మనం తోడ్పడినప్పుడు, తద్వారా కమ్యునిటీలను (సమూహాలను)దేశాలనే మనం సశక్తులను చేస్తున్నామని మనం చెబుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఇంతమంది మహిళల సమ్మేళనం చూసి సంతోషిస్తున్నాను. మహిళా శక్తిని కొనియాడటానికి విభిన్న తరాల వారు కలిసి రావడం నిజంగా అద్భుతం అని ఉరవకొండ ప్రాంతీయ సంచాలకుడు (రీజనల్ డైరెక్టర్)కృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చోళ సముద్రం గ్రామం మహిళా నాయక సంఘం (నెట్‌వర్క్) సభ్యురాలు నాగమణి, గతంలో మేము ఇంత ఉత్సాహంగా లేము. ఇప్పుడు నా కమ్యునిటీ (సమూహం), పక్షాన నేను బటికి పోతున్నందు వల మహిళలు కలిసి వచ్చినప్పుడు అది మరిన్ని అవకాశాలకు, మరింత ఆత్మ విశ్వాసానికి దారితీస్తుందని నేను గ్రహించాను అని చెప్పారు. చోళసముద్రం గ్రామంలో 150 కుటుంబాలకు చెందిన 142 మంది మహిళలు వివిధ క్రీడలూ, కార్యకలాపాల్లో పాల్గొన్నారు. వాటిలో ఆటలు, నృత్యాలు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై, మహిళల సాధికారత ప్రాముఖ్యతపై లఘు నాటికలూ ఉన్నాయి. ఇరు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా అనేక గ్రామాల్లో ఇటువంటి కార్యక్రమాలు జరుగుతున్నాయి.

రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు గురించి :

1969 నుంచి పిల్లలు, మహిళల, వైకల్యం గల వ్యక్తుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో భారతదేశ గ్రామీణ కమ్యునిటీ (సమూహాల) జీవన నాణ్యత మెరుగుదల కోసం పని చేస్తున్న ఒక ప్రభుత్వేతర సంస్థ రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు (ఆర్డిటి). నాణ్యమైన విద్య, ప్రాథమిక ఆరోగ్య సేవలు అండ్ ఆసుపత్రులు, గృహ నిర్మాణం, వసతుల కల్పన, మరింత ఆరోగ్యకరమైన పార్యవరణం, వీటన్నింటితో కూడిన సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలను ఆర్డిటి అమలు చేస్తోంది. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభకు సానబెడుతున్నది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలోని 3700కుపైగా గ్రామాల్లో ఆర్డిటి పని చేస్తోంది. అవసరమైతే, మరిన్ని వివరాల, ఇంటర్వ్యూల, దృశ్య శ్రవణ సామగ్రి కోసం లేదా సందేహ నివృత్తి కోసం మేనేజర్ ఎర్నెస్ట్ అభిషేక్ 9487904247 సంప్రదించాలని తెలియజేశారు.

ఎంతో మంది మహిళలకు పసుపు కుంకాలు లేకుండా చేసిన చరిత్ర వైసిపి నాయకులది

- మహిళలపై జరుగుతున్న నేరాల మీద కూడా పోలీసుల స్పందన సరిగా లేదు

- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత

మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం, మార్చి 8 ప్రభాతవార్త బ్యూరో

తనలాంటి ఎంతో మంది మహిళలకు పసుపు కుంకాలు లేకుండా చేసిన చరిత్ర వైసిపి నాయకులదని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. అంర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె ఉద్వేగ భరితంగా మాట్లాడారు. అనంతపురంలోని కళ్యాణదుర్గం బైపాస్‌లో ఉన్న రజాక్ ఫంక్షన్ హాల్‌లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలకు చెందినటువంటి ముఖ్యమైన మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీతను మహిళా నాయకురాళ్లు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. మహిళలు ఈ రోజు అన్ని రంగాల్లో రాణించడం సంతోషంగా ఉందన్నారు. మహిళలకు మిగతా 4లో...

మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తేనే అభివృద్ధి

- కుంచిట వక్కలిగ కార్పొరేషన్ రాజేశ్వరీ శంకర్‌రెడ్డి

కేక్ కట్ చేస్తున్న వక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్

అమరాపురం, మార్చి 8 ప్రభాతవార్త

మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే సమాజం అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్ రాజేశ్వరీ శంకర్‌రెడ్డి లు తెలిపారు. మండ పరిధిలోని హేమావతి ఆ్రమంలో కోటక్ మహేంద్ర బ్యాంకు నందు బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య తిథులుగా రాజేశ్వరీ శంకర్‌రెడ్డి హాజరై మహిళల సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో అన్ని రంగాల్లో మహిళల భాగస్వామ్యం పెరుగుతున్నట్లు ఇది శుభ పరిణామమన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు రాజకీయంగా, సామాజీకంగా ఉద్యోగ పరంగా అధిక ప్రధాన్యత ఇస్తున్నట్లు రోజురోజుకు అన్ని రంగాల్లో మహిళల భాగస్వాములుగా ఎదుగుతున ్నట్లు పేర్కొన్నారు. మహిళలకు సముచిత స్థానం ఇచ్చిన ముఖ్యమంత్రిగా జగన్ దేశంలోనే గుర్తింపు పొందినట్లు మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె తెలియజేశారు. కోటక్ మహేంద్ర బ్యాంకు వారు మహిళలకు డైరీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ ఉదయ్‌కుమార్, సిబ్బంది వెంకటేష్‌గుప్తా, నగేష్, కిశోర్‌బాబు గోపాల్ , శారదమ్మ, మహిళలు పాల్గొన్నారు.

ఎంఎల్‌సి అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

లేపాక్షి, మార్చి 8 ప్రభాతవార్త

ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

వచ్చిమరాయలనీమ పట్టభద్రుల తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మండల కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో బుధవారం పచారాన్ని నిర్వహించారు. హిందూపురం ఎమ్మెలే్య నందమూరి బాలకృష్ణ సూచనల మేరకు మండల కేంద్రమైన లేపాక్షిలో మండల కన్వీనర్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బ్యాలెట్ నమూనాలో ఒకటి సంఖ్యలో భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి పేరు పక్కన గడుల్లో ఒకటి సంఖ్య వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, మండల మైనార్టీ అధ్యక్షులు షెక్షావలి, బిసి సెల్ రవి, మంజునాథ్, బుల్లెట్ రవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకై సమావేశం

ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి శ్రేణులు

రొద్దం, మార్చి 8 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ తరుపున పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గెలుపు కోసం శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బి.కె పార్థసారథి ఆదేశాల మేరకు బుధవారం పెనుకొండ నియోకవర్గం కమిటి టిడిపి అధ్యక్షులు చిన్నప్పయ్య, హిందూపు పార్లమెంట్ అధిక ప్రతినిధి రొద్దం నరసింహులు, మండల కన్వీనర్ నరహరి, రామకృష్ణ, తెలుగు యువత లీడర్ ఈసి హరీస్, రుద్ర ప్రసాద్, నాగరాజు, సురేష్, కె. రామచంద్ర, ఈ చంద్ర, కెటి నగేష్, దుర్గప్ప,తిప్పన్న, దేవరాజు, క్రిష్టప్ప, నరసింహప్ప, రామాంజి, ధర్మాపాల్, దొడగట్ట పంచాయతీ గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

130 క్వింటాళ్ల రేషన్ పట్టివేత

చిలమత్తూరు, మార్చి 8 ప్రభాతవార్త

స్వాధీనం చేసుకున్న బియ్యం

మండలంలోని మరువకొత్తపల్లి గ్రామ సమీపంలోని శంకర్‌రెడ్డి పొలం వద్ద నుండి అక్రమంగా కర్నాటక రాష్ట్రానికి తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని బుధవారం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. బియ్యం తరలిస్తున్నారన్న సమాచారం మేరకు సిబ్బంది కలిసి దాడులు జరిపి బియ్యం అక్రమంగా తరలిస్తున్న సూర్యనారాయణ, జోగి శ్రీనివాసులు అనే ఇరువురిని అదుపులోకి తీసుకుని 130 క్వింటాళ్ల బియ్యంతో పాటు ఐచర్ వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

యువగళం సమీక్షలో పాల్గొన్న నాయకులు

సమీక్షలో పాల్గొన్న టిడిపి నాయకులు

అమరాపురం, మార్చి 8 ప్రభాతవార్త

యువగళం పాదయాత్ర ఈనెల 17వ తేదీన కదిరిలో ప్రారంభం అవుతున్న దృశ్యా పెనుకొండలో శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బి.కె పార్థసారథి ఆధ్వర్యంలో యువగళం పాదయాత్ర సంబంధించి సమీక్షలో మడకశిర నియోజకవర్గానిక చెందిన తెలుగు యువత పార ్లమెంటు ఉపాధ్యక్షులు రఘుయాదవ్, కోట్ల రంగేగౌడ్, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు బాలకృష్ణ, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంటు కార్యదర్శి ఆగ్రహారం నవీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బి.కె పార్థసారథి నారాలోకేష్ యువగళం పాదయాత్రలో తెలుగు యువత నాయకులు చేపట్టాల్సిన అంశాలపై సమీక్ష నిర్వహించినట్లు నాయకులు తెలిపారు.

టిడిపి నేత భార్యను పరామర్శించిన మాజీ మంత్రి పరిటాల సునీత

రామగిరి, మార్చి 8 ప్రభాతవార్త

అనారోగ్యానికి గురై అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రామగిరి మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కురుబ సుధాకర్ భార్యను మాజీ మంత్రి పరిటాల సునీత, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి రామగిరి మండల మాజీ ఎంపిపి బడముద్దల రంగయ్య కలిసి పరామర్శించారు. అలాగే మహిళా దినోత్సవం సందర్భంగా ఆమెను శాలువాతో సత్కరించడం జరిగింది.

పరామర్శిస్తున్న పరిటాల సునీత

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

మడకశిర మార్చి 08 ప్రభాతవార్త

మండల పరిధిలోని వైబి.హళ్ళి గ్రామంలో ఆర్డీటి ఆధ్వర్యంలో జీవిక యోగానంద్ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వైబి.హళ్ళి వైఎస్ జనార్ధన్‌రెడ్డి ముందుగా మహిళ లందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్త్రీ కుటుంబంలో బాధ్యత కోసం కుటుంబ బంధం కోసం కుటుంబంలో అందరికి ఆత్మీయతను పెంచుతూ కుటుంబం కోసం అహర్నిషలు కష్టపడుతుందని ఓర్పులో సహనంలో బూదేవితో సమానమని అన్నారు. బిడ్డకు తల్లిగా, తమ్ముడికి అక్కగా, అన్నకు చెల్లిగా, భర్తకు భార్యగా ఆమె సేవలు చిరస్మరణీయమని అన్నారు. అందుకే మహిళలను గౌరవించండి అని అన్నారు. ఈ సందర్భంగా మహిళలకు శాలవా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జీవిక యోగానంద, సిపిఎం రామాంజినేయులు, ఆర్డీటి సిబ్బంది, మహిళలు,గ్రామప్రజలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైబి.హళ్ళి వైఎస్.జనార్ధన్‌రెడ్డి

మహిళను సన్మానిస్తున్న దృశ్యం

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

మహిళలతో బికె పార్థసారథి

పెనుకొండ, మార్చి 8 ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పెనుకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ సత్యసాయి జిల్లా తెలుగు దేశం పార్టీ అద్యక్షులు బికె.పార్థసారథి కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళల ఆర్థిక స్వాలంబన కోసం స్వయం శక్తి సంఘాలను ఏర్పాటు చేసిన ఘనత నారా చంద్రబాబునాయుడుదని అన్నారు. మ హిళలు వంట కోసం కట్టెల పొయ్యిలు వాడుతున్న సందర్భంలో దీపం పథకం ప్రవేశ పెట్టి గ్యాస్ సిలెండర్లను అందజేసి వారికి అండగా నిలిచారన్నారు. నందమూరి తారక రామారావు ఆస్తిలో స్త్రీలకు హక్కులు కల్పించి వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయి తెలుగు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

అగళి, మార్చి 8 ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అగళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ యాత్రి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. అగళి పుర వీధుల గుండా ఆరోగ్య కేంద్రం సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ యాత్రి మాట్లాడుతూ.. స్త్రీలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలన్నారు. స్త్రీకి ఓర్పు, సహనం అధికమని, స్త్రీల వల్లే జాతి మనుగడ సాధ్యమని, స్త్రీలకు ప్రభుత్వాలు గౌరవాన్ని ఇస్తున్నాయని ఇదే ఒరవడిని భవిష్యత్తులో కొనసాగించాలని, స్త్రీల ప్రాధాన్యతను వివరించారు.

ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

పావగడ నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం

- ఎమ్మెల్యే వెంకటరమణప్ప

పావగడ, మార్చి 8 ప్రభాతవార్త

పావగడ నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధే నా ధ్యేయమని స్థానిక ఎమ్మెల్యే మాజీ మంత్రి వెంకట రమణప్ప తెలిపారు. బుధవారం తాలూకాలోని నిడిగల్ హోబిళి లోని క్యాతగానహళ్లి, కొడిగెనహళ్లి, కదిరేహల్లి గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. తాలూకాలో ఇప్పటికే వందకోట్లతో తార్‌రోడ్ల నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. 25 కోట్లతో పాఠశాల భవనాల నిర్మాణం చేపట్టామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే దేశాభివృద్ధి, రాష్ట్రాభివృద్ధి చెందాయన్నారు. నరేంద్ర మోదీ అబద్దాలు చెబుతూ దేశ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కదిరేపల్లి జగన్నాథ్, కరియణ్ణ, క్యాతగనహళ్లి నాగరాజు, మాజీ జడ్పి మెంబర్ పాపన్న ఉన్నారు.

కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

హెల్త్ సొసైటీ ఆధ్వర్యంలో విశ్వ మహిళా దినోత్సవం

మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

పావగడ, మార్చి 8 ప్రభాతవార్త

పావగడ పట్టణంలోని విద్యుత్ కంప్యూటర్ షెంటర్‌లో హెల్ప్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం విశ్వమహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హెల్ప్ సొసైటీ అధ్యక్షులు మానం శశికిరణ్ మాట్లాడుతూ.. సమాజంలో మహిళలు అర్ధరాత్రి ఒంటరిగా తిరిగిన నాడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లేనని అప్పుడే మహిళా దినోత్సవాలకు అర్థం ఉంటుందన్నారు. సమాజంలో మహిళలకు రక్షణ కల్పించడం, గౌరవించడం ప్రతి ఒక్కరూ నర్చుకోవాలన్నారు. నేడు సమాజంలో మహిళలపై జరుగుతున్న దౌర్జాన్యాలను ఖండించాలన్నారు. మహిళలు కూడా నేడు అన్ని రంగాల్లోనూ పురుషులతో సమానంగా అభివృద్ధి చెందుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం మహిళలకు కల్పించే సౌకర్యాలను అధికారులు వారికి అందేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సొసైటీ పతాధికారులు పాల్గొన్నారు.

సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

-మాజీ మంత్రి పల్లెరఘునాథ్ రెడ్డి

పుట్టపర్తిటౌన్, మార్చి 08, ప్రభాతవార్త

మహిళలకు పసుపుకుంకుమ అందిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

సమాజ అభివృద్ధిలో మహిళలదే కీలక పాత్ర అని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ, అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని, మహిళలకు ఆస్తిహక్కు, 33శాతం రిజర్వేషన్‌ను కలిపించిన ఘనత ఎన్‌టిఆర్‌కె దక్కుతుందన్నారు. డ్వాక్రా మహిళలు ఈ రోజు ఆర్థిక స్వావలంభన సాధిస్తున్నారంటే చంద్రబాబు చలువేనని, అనంతరం మాజీ ఎంపిపి వాణి, రాములమ్మలతో పాటు కౌన్సిలర్లు, మాజీ మహిళా కౌన్సిలర్లను శాలువతో సత్కరించారు. పాల్గొన్న మహిళలందరికీ పసుపుకుంకుమలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ రామాంజినేయులు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ బెస్తచలపతి, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ పాల్గొన్నారు.

అంధ మహిళలకు నూతన వస్త్రాలు పంపిణీ

అంధమహిళలకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

పుట్టపర్తిరూరల్, మార్చి 08, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పట్టణ పరిధిలోని బ్రహ్మణపల్లిలో శ్రీసాయిశ్రీనివాస కల్యాణ మండపం నందు అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకొని అంధమహిళలకు నూతన వస్త్రాలను సామకోటి ఆదినారాయణ పంపిణీ చేశారు. ఈ మేరకు రాష్ట్ర మహిళా కో ఆర్డినేటర్ బి.లక్ష్మినారాయణమ్మ, రాష్ట్ర అధ్యక్షులు నాగార్జున, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు సరళీ, ఎన్ఎఫ్‌బి జిల్లా అధ్యక్షులు కె.విజయభాస్కర్‌రెడ్డి, సత్యసాయి జనరల్ సెక్రెటరీ నంజప్పల ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ అంధుల సమాఖ్య రాష్ట్ర స్థాయి అంధుల మహిళా దినోత్సవ వేడుకలకు సామకోటి ఆదినారాయణ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంద్రధనస్సు సప్తవర్ణాలతో ఆకాశానికి అందిన్ని తెస్తుందని, మహిళలు తమ లోని సుగుణాలతో హరివిల్లులోని అందమైనరంగుల్ని తలపించే ఈ లోకాన్ని ఆందంగా మారుస్తారన్నారు. ఓపిక, కరుణ, సాహసం, ముందచూపు, తెలిపి,త్యాగం, సృజన ఒక్కోక్క వర్ణానికి ఒక్కోక్క సుగుణం ప్రతిభింభించేలా నారీ శక్తి అద్భుతమన్నారు. మహిళా స్వావలంభన దిశగా సమాజం పునరాంకితం కావాలని ఆకాంక్షిస్తూ అంధుల మహిళలకు సంబంధించి భవన ఏర్పాటుకు సాయం చేయాలని కోరగా, తన శక్తికి మించి సాయం అందిస్తానని తెలియజేశారు. అనంతరం దాదాపు 100 మందికిపైగా అంధ మహిళలకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కేశాని ఆదినారాయణ, బి.లక్ష్మినారాయణమ్మ, నాగార్జున, సరళ, విజయభాస్కర్, నంజప్ప, వెంకటరాముడు, సుజాత, కళావతి, లలితమ్మ, జయరాములు, తదితరులు ఉమ్మడి జిల్లా అనంతపురం,కర్నూలు, కడప తదితర ప్రాంతాల నుండి విచ్చేసిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థి కోసం ప్రచారం

అమరాపురం, మార్చి 8 ప్రభాతవార్త

ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధిలో శివరం గ్రామ పంచాయతీ నందు వైఎస్ ఎంపిపి కృష్ణమూర్తి, శివరం మాజీ సర్పంచ్ సీనియర్ వైకాపా నాయకులు పేలుబండ ప్రసాద్‌ల ఆధ్వర్యంలో బుధవారం వైఎస్ఆర్‌సీపీ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి విజయం కోసం పట్టభద్రులతో ఇంటింటికివెళ్లి ఓట్లను అభ్యర్తించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన పథకాలను గుర్తించి వైకాపా అభ్యర్థికి మొదటి ప్రధాన్యత ఓటు వేయాలని వారు విన్నవించారు. ఇందులో నాయకులు మారెన్న తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 4న రాష్ట్ర రాజధాని విజయవాడ ముట్టడి

కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

కుందుర్పి, మార్చి 8 ప్రభాతవార్త

మాదిగల సంగ్రామ పాదయాత్ర బ్రహ్మసముద్రం మండలం, శెట్టూరు మండలాల్లో ముగించుకుని 3వ రోజు కుందుర్పి మండలంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మార్పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ చెన్నోళ్ల తిరుపాలు, ఎంపిపి నాగరాజు, నాయకులు రెండ సింగల్ విండో డైరెక్టర్ వన్నూరురెడ్డి నిజవల్లి బాబుఅన్న సంగ్రామ పాదయాత్ర ప్రారంభించారు. మాదిగల ఆవేదన బాధ దు:ఖం నుంచి పుట్టిందే వర్గీకరణ ఆకాంక్ష.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మన జాతిని నడిపిద్దాం 2014 ఎన్నికల ముందు బిజెపి ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ చేసి మాదిగల పక్షాన నిలబడతామని మాట ఇస్తూ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చడం జరిగింది. మరి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అ ధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు అవుతున్నా వర్గీకరణ ఊసే ఎత్తక పోవడం చాలా బాధాకరం. ఇచ్చిన మాట కట్టుబడి వచ్చే పార్లమెంట్ సమావేశంలో వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్దత కల్పించకపోతే బిజెపి ప్రభుత్వంపై మాదిగలు మరో పోరాటానికి సిద్దం అవుతామని తెలిజేశారు. ఏప్రిల్ 4న రాష్ట్ర రాజధాని విజయవాడ రహదారుల దిగ్బంధం చేస్తామని అలాగే బిజెపి పార్టీ ముందు ఎంఆర్‌పిఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో బిజెపి పార్టీ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నామన్నారు.

ఈ పాదయాత్రలో ముఖ్య అతిథులుగా జిల్లా సీనియర్ గుంతకల్లు వైభీమలింగ మాదిగ, జిల్లా కోకన్వీనర్ మెచ్చిరి కళా మండలి అధ్యక్షులు ఎర్రబోరుపల్లి నరసింహా, జయప్రకాష్ మాదిగ, గిరిజన సంక్షేమ సంఘం వ్యవస్తాపక అధ్యక్షులు తిప్పేస్వామి నాయక్, రాష్ట్ర అధ్యక్షులు ధనుంజయ నాయక్, దళిత జన జాగృతి రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌కె రాజు, కో కన్వీనర్ సాకే గురుమూర్తిమాదిగ, కళ్యాణదుర్గం తాలూకా కన్వీనర్ కో కన్వీనర్ రామన్న, యాటకల్లు రాము, నాగార్జున, శివ, వాసు పిల్లలపల్లి అనిల్‌కుమార్, గంగాధర బాబు, కృష్ణాపురం బొమ్మన్న, తిప్పేపల్లి రాజు, చెర్లోపల్లి, వెంకటేష్, బ్రహ్మసముద్రం మండలం అధ్యక్షుడు రమేష్ ఉపాధ్యక్షులు తిప్పేస్, వసంతు, శెట్టూరు మండల అధ్యక్షులు తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

పురుషులతో సమానంగా అన్నింటా మున్ముందుకు

- అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో యూనియన్, గ్రామీణ బ్యాంకు మేనేజర్లు

గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయురాళ్లకు చిరుకానుకలు అందజేసిన దృశ్యం

బత్తలపల్లి, మార్చి 8 ప్రభాతవార్త

ప్రస్తుత సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్నింటా మున్ముందుకు దూసుకుపోతున్నారని యూనియన్‌బ్యాంకు మేనేజర్ రమేష్, గ్రామీణ బ్యాంకు మేనేజర్ బద్రినాథ్, ఐకేపి ఏరియా కోఆర్డినేటర్ రామేశ్వరరెడ్డిలు అన్నారు.. బుధవారం స్థానిక భారతి మండల సమాఖ్య కార్యాలయంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు రామాంజినమ్మ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా హజరై మాట్లాడుతూ నాడు వంటింటికే పరిమితంగా వున్న మహిళలు నేడు అన్నింటా సగభాగమై ముందుకు దూసుకుపోతున్నారన్నారు. ఉత్తమ గ్రామైక్య సంఘంగా ఉప్పర్లపల్లి గ్రామైక్య సంఘం, ఉత్తమ ఆనిమేటర్‌గా షంసాద్, ఎంఎంఎస్ అకౌంటెంట్ గోవిందమ్మలకు మొమెంటో ఇచ్చి సత్కరించారు.

ఆర్డీటి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళాదినోత్సవం

సమావేశంలో మాట్లాడుతున్న ఏసి రామేశ్వర్‌రెడ్డి

బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆర్డీటి సంస్థ ఆధ్వర్యంలో బత్తలపల్లి బాలికల ఉన్నత పాఠశాలలో మహిళలే నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళల పాత్ర అన్ని రంగాలలో ముందుకు దూసుకుపోతోందన్నారు. అనంతరం మహిళలకు పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనవరచిన వారికి బహుమతులు అందజేశారు. అంతకు ముందు మండలకేంద్రంలో ర్యాలీలు, మానవహారాలు ఏర్పాటు చేసి మహిళల ఉన్నతిని చాటుతూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఖాసీం, హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మన్న, ఆర్డీటి, ఏటిఎల్ రుక్మాంగద, సిబిటి కాటమయ్య, సిఓ వెంకటేష్, కల్చరల్ సిఓ శ్రీరాములు, ఆర్డీటి మహిళా సంఘసభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో : మండలకేంద్రంలోని మహాత్మా జ్యోతిభా పూలే గురుకుల పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ప్రిన్సిపాల్ సత్యనారాయణ ఆద్దర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు సాధికారత సాధించినపుడే దేశం అన్ని రంగాలలో ముందుంటుందన్నారు. అంతకు ముందు పాఠశాలలోని మహిళా సిబ్బందికి విద్యార్థులు, భోదన, భోదనేతర సిబ్బంది కానుకలు అందజేశారు.

5వ తరగతికి దరఖాస్తులు ఆహ్వానం

సత్యనారాయణ

బత్తలపల్లి, మార్చి 8 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని మహాత్మా జ్యోతిభాపూలే గురుకుల పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరంకు గాను 5వ తరగతిలో ప్రవేశానికి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సత్యనారాయణ తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశానికి ఏప్రిల్ 4వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. బిసి, ఈబిసి విద్యార్థుల వయస్సు 9నుండి 11సంవత్సరాలు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల వయస్సు 9నుండి 13 సంవత్సరాలు మించరాదన్నారు. కుటుంబ సభ్యుల వార్షికాదాయం లక్ష రూపాయలుగా వుండి, ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పాఠశాలలో కనీసం రెండేళ్లు చదివి వుండాలన్నారు. ఎంపిక ప్రవేశ పరీక్ష ద్వారా జరుగుతుందన్నారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కన్నుల పండుగలా కాటకోటేశ్వరస్వామి లంకాదహనం

బత్తలపల్లి, మార్చి 8 ప్రభాతవార్త

ప్రత్యేక అలంకరణలో కాటికోటేశ్వరుడు

మండలంలోని సంజీవపురం సమీపంలో వెలసిన కాటికోటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రాత్రి భక్త జనసందోహం నడుమ కన్నుల పండుగలా లంకదహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అందంగా అలంకరించి స్వామి ప్రభను క్షేత్రంలో ఊరేగించిన అనంతరం పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. భక్తులు దీనిని లంకాదహనంగా అభివర్ణిస్తారు. ఆంజనేయుడు ఆ కాలంలో లంకలో లంకాదహనం చేసినట్లుగా భక్తుల విశ్వాసం. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో క్షేత్రం మొత్తం సందడి వాతావరణం నెలకొంది. అదే విధంగా క్షేత్రంలోని మహాంకాళి ఆలయంలో గో పూజను నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల వారు ఎద్దుల బండ్లను క్షేత్రానికి ప్రత్యేకంగా అలంకరించుకుని వచ్చారు. రూరల్ సిఐ మన్సూరుద్దీన్, ఎస్ఐ శ్రీహర్షలు తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. . క్షేత్రానికి వచ్చిన భక్తులకు అన్నధాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఆర్డీటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

అమరాపురం, మార్చి 8 ప్రభాతవార్త

ఆర్డీటీ ఆధ్వర్యంలో ర్యాలీ

మండల పరిధిలో పుల్లికుంట గ్రామం నందు ఆర్డీటీ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో బుధవారం మహిళలు ఆర్డీటీ అధికారులు ప్రభుత్వ అధికారులు కలిసి పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి మహిళలతో మానవహారాన్ని ఏర్పాటు చేశారు.

03ATP08_03ATP08.qxd 08-03-2023 PM 11:31 Page 1

మహిళల పక్షపాతి సీఎం జగన్

- వైసిపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి - వైకాపా కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

అనంతపురం సిటీ, మార్చి 8 ప్రభాతవార్త

మహిళల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైసిపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి పేర్కొన్నారు. వైసీపీ జిల్లా కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఆర్టిసి రీజనల్ చైర్మన్ మాల్యవంతం మంజుళ, రాష్ట్ర నాటక అకాడమి చైర్మన్ రాగే హరిత, ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, మహిళా విభాగం నగరాధ్యక్షురాలు కృష్ణవేణితోపాటు పలువురు కార్పోరేటర్లు పెద్ద ఎత్తున వైసిపి మహిళా విభాగం నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడున్నరేళ్ల పాలనలోనే మహిళా సాధికారత, మహిళా సంక్షేమం, మహిళలకు రాజకీయ ప్రాధాన్యత, కల్పించడం వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నామినేటెడ్ పదవుల్లో, రాజకీయ పదవుల్లో 50 శాతం పైగా మహిళలకు కేటాయించిన ఘనత ముఖ్యమంత్రికి మాత్రమే దక్కుతుందన్నారు. మహిళా అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వెంట మహిళలంతా నడుస్తారని, రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మహిళలు అండగా నిలుస్తారని పేర్కొన్నారు.

మహిళా దినోత్సవ సంబరాల్లో వైసీపీ మహిళా నేతలు

ఘనంగా మహిళా దినోత్సవం

అనంతపురం, మార్చి 8 ప్రభాతవార్త బ్యూరో

బుధవారం బచ్చన్ ఏ ప్లేస్కూల్ యాజమాన్యం చైర్మన్ దాదాగాంధీ ప్రిన్సిపాల్ సరితారెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ సిందు గైనకాలజిస్టు డా.దివ్యశ్రీ స్పెషలిస్టు, అలాగే డాక్టర్ రుహియా, డాక్టర్ సునీతిరేడియోలజిస్టు, ఎస్జిటి టీచర్ నుస్రత్ జహా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రుహియా మాట్లాడుతూ.. మహిళలు చదువుకుంటేనే సమాజానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. వారు ఆర్థికంగా ఎదిగితే అన్ని రంగాల్లో విజయం సాధఇంచినట్లేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులు విచ్చేసి నిప్పులేని వంట కేవలం 10 నిమిషాల్లో స్నాక్స్ ఆరోగ్య కరమైన వంటలు చేసి జడ్జిలను అలరింపజేశారు. ఇందులో బెలూన్ బ్లోయింగ్ ఆట, బాల్ ట్రో ఆట, రాంప్ వాక్చేసి అందర్నీ ఆకట్టుకున్నారు. అలాగే బచ్చన్ స్కూల్ ఉపాధ్యాయులు మంచి నృత్యం చేసి అందరినీ ఆకట్టుకునేలా చేశారు. మహిళలకు బహుమతులు ఇచ్చి వారిని మెప్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సరిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

వైకాపా అరాచక పాలనను అంతమొందించండి

- జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి సరిపూటి రమణ

అనంతపురం అర్బన్, మార్చి 8 ప్రభాతవార్త

రానున్న పశ్చిమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో వైకాపా అరాచక పాలన అంతమొందించాలంటే టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, పట్టభద్రులను కోరారు. టిడిపి అభ్యర్థిని గెఇపించాలని మాజీ కార్పోరేటర్ సరిపూటి రమణ రాజారావు, శీసాల శీను, కూచిహరి, గోపాల్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెల్లం శ్రీనివాసులు, దేరంగుల మల్లి, బాలయాదవ్, సరిపూటి శ్రీకాంత్, నాగరాజునాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

రిటైర్డ్ పోలీసు అధికారికి ఎస్పీ సన్మానం

- 98వ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా పోలీసులు

అనంతపురం న్యూటౌన్, మార్చి 8 ప్రభాతవార్త

పోలీసు శాఖలో సుదీర్ఘంగా పని చేసి పదవీ విరమణ పొందాక కూడా సుమారు మూడున్నర దశాబ్దాల పైబడి ఆరోగ్యంగా నేటికీ జీవిస్తూ 98వ పుట్టిన రోజు జరుపుకున్న ఓ రిటైర్డ్ డిఎస్పీ డి.దేవానందంని జిల్లా ఎస్పీ డాక్టర్ పకీ ర్రప్ప కాగినెల్లి సూచనలతో అనంతపురం జిల్లా పోలీ సులు బుధవారం పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. అనంతపురం డిఎస్పీ జి.ప్రసాదరెడ్డి, ఇతర పోలీసు అధికారులు స్థానికంగా ఉన్న ఆ రిటైర్డ్ అధికారిని సత్కరించారు. అనంతపురం డిఎస్పీతోపాటు నగర సిఐలు రవిశంకర్‌రెడ్డి, శివరాముడు, కత్తి శ్రీనివాసులు, జాకీర్‌హుస్సేన్ తదితరులు కృపానందనగర్‌లో ఉన్న దేవదానం ఇంటికి వెళ్లి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు.

రిటైర్డ్ డిఎస్పీని సన్మానిస్తున్న దృశ్యం

జగన్ ప్రభుత్వానికి చరమగీతం పాడండి

- టిడిపి డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి పిఎం లక్ష్మిప్రసాద్

అనంతపురం అర్బన్, మార్చి 8 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టిడిపి డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పిఎం లక్ష్మిప్రసాద్ పట్టభద్రులను కోరారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు అనంతపురం ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి సూచనల మేరకు క్లస్టర్ ఇన్‌చార్జ్ గుర్రం నాగభూషణ, సలహా మేరకు బుధవారం పట్టణంలోని పావని ఆసుపత్రి చిన్నారి ఆసుపత్రి, హృదయ ఆసుపతి తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 20వ ఏరియా ఇన్‌చార్జ్ అండ్ డాక్టర్ సెల్ స్టేట్ సెక్రెటరీ డా.పిఎం లక్ష్మిప్రసాద్ 21వ ఇన్‌చార్జ్ చెరుకుతోట పవన్‌కుమార్ తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

- మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన వైకుంఠం విజయలక్ష్మి

అనంతపురం అర్బన్, మార్చి 8 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అర్బన్‌కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వైకుంఠం ప్రభాకర్ చౌదరి సతీమణి వైకుంఠం విజయలక్ష్మి కేక్ కట్ చేసి మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నేడు మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని, మహిళా అభ్యుదయంతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అంతకు ముందు జూమ్ ద్వారా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అర్బన్ పార్టీ కార్యాలయంలో తెలుగు మహిళతో మాట్లాడారు. కార్యక్రమంలో తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న, నగర మహిళా అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి, కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ శివబాల, సరల, రాధాదేవి, షరీనా, జానకీ, శశికళ, శిల్పా, వసుందర, హసీనా, గౌసియా, సుజాత, వెంకటలక్ష్మి, వరలక్ష్మి, పద్మావతి, దేవి తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న టిడిపి మహిళా నేతలు

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అత్యవసర మందుల పంపిణీ

అత్యవసర మందులను పంపిణీ చేస్తున్న దృశ్యం

మొక్కలను నాటుతున్న దృశ్యం

అనంతపురం, మార్చి 8 ప్రభాతవార్త బ్యూరో

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీ సత్యసాయి జిల్లా శాఖ బుధవారం బుక్కపట్నంలో ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అత్యవసర మందులను రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీ మెంబర్ బయారెడ్డి దంపతులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా కార్యదర్శి జిబి.విశ్వనాథ్ మాట్లాడుతూ.. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా సాధికారత, వారి అభ్యున్నతి గురించి, ప్రతి ఒక్కరూ ఆరోగ్య వంతులుగా ఉండాలని, మంచి ఆహారం తీసుకోవాలని వైద్య కేంద్రానికి వచ్చే వారికి సేవ చేయాలని మహిళలను ఉద్దేశించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అత్యవసర మందులను అందజేసిన బయారెడ్డి దంపతులను వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అభినందించారు. ఆసుపత్రి ప్రాంగణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్‌వైజర్ రామ్మోహన్, హెల్త్ ఎడ్యుకేటర్ విజయ్, మురళీ, సాంబశివమ్మ, సూపర్‌వైజర్ శాంతి, రెడ్‌క్రాస్ కోఆర్డినేటర్ బి.రమేష్, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

జగన్న పాలనలో అటు ఉద్యోగాభివృద్ధి.. విద్యాభివృద్ధి

- సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి

శింగనమల, మార్చి 8 ప్రభాతవార్త

రాష్ట్రంలో జగనన్న పాలనలో అటు ఉద్యోగ అభివృద్ధ, ఇటు విద్యాభివృద్ధి జరుగుతోందని సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంవి.రామచంద్రారెడ్డిలను గెలిపించాలని మండల పరిధిలోని శివపురం, బండమీదపల్లి, చక్రాయపేట, జులాకాలువ, జలాలపురంల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అటు సచివాలయాల్లో 1.20 లక్షల ఉద్యోగాలు సృష్టించి విశాఖపట్నం గ్లోబల్ సమ్మిట్‌లో సుమారు 6 లక్షల ఉద్యోగల కల్పనకు కృషి చేసిన ఘనత ఒక్క జగనన్నకే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగాల కల్పనలో తనదైన ముద్ర వేసుకుని ముందుకు వెళ్తున్న జగనన్నకు పట్టభద్రులు అందరూ కలిసి ఓట్లు వేయాలని, జగనన్న పాలనలో అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ పట్నం నగేష్, ఎంపిపి యోగేశ్వరి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బొమ్మన శ్రీరామిరెడ్డి

బైరెడ్డి సిద్ధార్థరెడ్డి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి

అనంతపురం సిటీ, మార్చి 8 ప్రభాతవార్త

వైసిపి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మధన్ మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. తన కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపడుతున్న పాదయాత్రకు మద్దతుగా పాల్గొనేందుకు బైరెడ్డి సిద్దారెడ్డి పెద్దప ప్పూరు మండలానికి విచ్చేస్తున్నారన్నారు. బుధవారం సాయంత్రం 4 గంటలకు జరిగే బహిరంగ సభలో బైరెడ్డి సిద్దా ర్థరెడ్డి హాజరు అవుతారని కార్యక్రమానికి జిల్లాలోని యువకులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి

సాయం అందించడం ఎంతో సంతోషకరమని, వారి వైవాహిక జీవితం ఆనందంగా, సంతోషంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

వివాహానికి ఆర్థిక సాయం

- తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు

శింగనమల, మార్చి 8 ప్రభాతవార్త

మండల పరిధిలోని రాచేపల్లి గ్రామానికి చెందిన సాకే లక్ష్మిదేవి, సాకే శ్రీనివాసులు కుమార్తె అనిత వివాహానికి బుధవారం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు 10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాల వివాహాలకు ఆర్థిక సాయం అందించడం ఎంతో సంతోషకరమని, వారి వైవాహిక జీవితం ఆనందంగా, సంతోషంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సాయం అందజేస్తున్న దండు శ్రీనివాసులు

చంద్రబాబు సిఎంగా ఉంటేనే మహిళలకు న్యాయం - మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం రూరల్, మార్చి 08 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉంటేనే రాష్ట్రంలోని మహిళలకు న్యాయం జరుగుతుందని మాజీ మంత్రి పరిటాల సునీత తెలిపారు. బుధవారం అనంత రూరల్ పరిధిలోని రజాక్ ఫంక్షన్ హాల్‌లో టిడిపి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పరిటాల సునీత, రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల మహిళా నాయకురాలు, మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కేక్ కట్ చేసి పరిటాల సునీతను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ మహిళాలు అన్ని రంగాల్లో రాణించి తమ ప్రతిభను చాటుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం మహిళాలు ప్రపంచంలో అన్ని రంగాల్లో తమ చాతుర్యాన్ని చాటుతున్నారని తెలిపారు. మహిళాలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని మహిళాలకు సింహాభాగం ఫలాలు అందే విధంగా చేసిన నాయకుడు ఎన్‌టిఆర్‌నేన్నారు. ఆయన తరువాత టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు కూడా మహిళాలకు అధిక ప్రాధాన్యమిస్తూ వచ్చారన్నారు. ఇటీవల వైసిపి ఇకతాయిలు పరిటాల రవిపై అనుచిత వ్యాఖ్య లు చేయడం జరుగుతుందని ఆసలు వారికి పరిటాల రవి గురించి తెలుసని అలా మాట్లాడుతున్నారో చెప్పాలన్నారు. వైసిపి వారు ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో చిచ్చు పెట్టే విధంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. ఆ రోజుల్లో కాంగ్రెస్ వారు చేసిన దురాగతాలకు ఎంతో మందికి పసుపు కుంకాలు దూరమయ్యాయన్నారు. ఒక మహిళ తన భర్తను కోల్పోతే ఆ కుటుంబాన్ని నడిపేందుకు ఎంత ఇబ్బంది పడుతుందో వారికి ఏం తెలుసన్నారు. భర్తలను కోల్పోయిన మహిళలు ఇళ్లలో ఎంత ఇబ్బంది పడుతున్నారో ఒక్క సారి ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడే వారు తెలుసుకోవాలన్నారు. మరోసారి పరిటాల రవి గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చ రించారు. రెచ్చిగోట్టే వ్యాఖ్యలు చేస్తున్న పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోరు కాని మాటాంటీ వారు సమావేశాలు నిర్వహించుకుంటే అడ్డు కుంటారన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలకు పూర్తిగా అన్యాయం జరుగుతుందన్నారు. జాకీ పరిశ్రమ రాప్తాడుకు వచ్చి ఉంటే సుమారు 6 వేల మందికి ఉపాధి లబించేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉంటేనే రాష్ట్రంలోని మహిళాలకు న్యాయం జరుగుతుందని మహిళా లోకం ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించాలన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

మాజీ మంత్రి పరిటాల సునీతను సన్మానిస్తున్న మహిళలు

వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

- మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైపుల్లాబేగ్

అనంతపురం సిటీ, మార్చి 8 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైపుల్లా బేగ్ కోరారు. నగరంలోని పలు క్రీడా మైదానాలతోపాటు పలు డివిజన్లలో పట్టభద్రులు, ఉపాధ్యాయులను కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటువేయాలని కోరారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గౌస్‌బేగ్, 29వ డివిజన్ కన్వీనర్ షేక్ జావిద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైసీపీ నేతలు

వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డిని గెలిపించండి

అక్కంపల్లి గ్రామ సర్పంచ్ వడ్డే మల్లెల పుష్పావతి లింగమయ్య,నాయకులు.

అనంతపురం రూరల్, మార్చి 08 ప్రభాతవార్త:

పశ్చిమరాయలసీమ పట్టభద్రుల వైకాపా ఎమ్మెల్సీ వెన్నపూస రవీంద్ర రెడ్డిని గెలిపించాలని అక్కంపల్లి గ్రామ సర్పంచ్ వడ్డే మల్లెల పుష్పావతి లింగమయ్య, నాయకులుపట్టభద్రులను కోరారు. బుధవారం రాప్తాడు నియోజకవర్గం అనంత రూరల్ మండలంలోని అక్కంపల్లి పంచాయితీలో సర్పంచ్ వడ్డే మల్లెల పుష్పావతి స్థానిక నాయకులతో కలసి పశ్చిమరాయలసీమ పట్టభద్రుల వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెండ్డికి మద్దతూగా ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించి గ్రామం లోని పట్టభద్రులను మొదటి ప్రాధాన్యత ఓటు వెన్నపూస రవీంద్రరెడ్డికి వేచి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సంజీవ రాయుడు, నాయకులు, సచివాలయా కన్వీనర్లు, వార్డు సభ్యులు, గృహసారాధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్,నాయకులు.

దిశ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

అనంతపురం క్రైం, మార్చి 8 ప్రభాతవార్త

.జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు అనంతపురం దిశ పోలీస్ స్టేషన్‌లో డిఎస్పీ ఆర్ల శ్రీనివాసులు ఆధ్వర్యం లోఘ నంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. దిశ పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న మహిళా పోలీసు సిబ్బంది సేవలను గుర్తు చేస్తూ వారిని డిఎస్పీ, సిడబ్ల్యూసి చైర్మన్ మేడా రామలక్ష్మిలు సత్కరించారు. స్వీట్స్ అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వమే మన ప్రగతికి మూలం. విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం, టెక్నాలజీ వంటి పలు రంగాల్లో మహిళలు రాణిస్తూ మహిళా సాధికార సాధన దిశగా అడుగులు వేస్తున్నారని డిఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దిశ కౌన్సిలింగ్ టీం మెంబర్ శ్రీకళ, దిశ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

శింగనమల, మార్చి 8 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కమ్యునిటీ హెల్త్ సెంటర్‌లో బుధవారం అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్యునిటీ హెల్త్ సెంటర్ పర్యవేక్షణ అధికారి డాక్టర్ రమణా నాయక్ కేక్ కట్ చేసి మహిళా సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో మన పరిధిలో చేతనైన విధంగా మహిళలను గౌరవించి వారికి ముందుకు నడవడానికి ఒక సోదరుల్లాగా ప్రతి ఒక్కరూ చేయిచేయి కలుపుదాం, ఆడవారిని గౌరవిద్దామన్నారు. ఈ సందర్భంగా మరోసారి ప్రతి ఒక్క ఆడ బిడ్డకు మహిళా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రిలోని వైద్య సిబ్బంది, పెద్ద ఎత్తున మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా దినోత్సవం సందర్భంగాకేక్ కట్ చేస్తున్న దృశ్యం

మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నాం.. ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత

అనంతపురం సిటీ, మార్చి 8 ప్రభాతవార్త

మహిళల ఆర్థిక సంక్షేమానికి మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఏడిసిసి బ్యాంకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని చైర్మన్ లిఖిత పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏడిసిసి బ్యాంకు ప్రదాన కార్యాలయంలో మహిళా ఉద్యోగులతో కలిసి ప్రత్యేకంగాకేక్ కట్ చేసి స్వయంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తమ పాలక వర్గం మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో స్వయం సహాయక సభ్యులకు రూ.20లక్షల వరకు తక్కువ వడ్డీతో రుణాలు అందించడం జరుగుతోందన్నారు. అదే విధంగా ఏడిసిసి బ్యాంకు పరిధిలో పని చేస్తున్న మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటోందన్నారు. నాబార్డ్ డిడిఎం అనురాధ మాట్లాడుతూ.. నేడు ప్రపంచంలో అన్ని రంగాల్లోనూ రాణిస్తున్న ఘనత భారత దేశ మహిళలకు మాత్రమే దక్కుతుండటం మహిళలంతా గర్వించ దగ్గ విషయమన్నారు. భారత రాష్ట్రపతిగా ఒక మహిళ ఉండటం దేశానికే గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో బ్యాంకు ఏజిఎం ప్రసన్న లక్ష్మితోపాటు పలువురు మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎడిసిసి కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న చైర్మన్ లిఖిత

వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డిని గెలిపించండి

రూరల్ మండల యూత్ కన్వీనర్ డాక్టర్. కె.శ్రీనివాసులు.

అనంతపురం రూరల్, మార్చి08ప్రభాతవార్త:

పశ్చిమరాయలసీమ పట్టభద్రుల వైకాపా ఎమ్మెల్సీ వెన్నపూస రవీంద్రరెడ్డిని గెలిపించాలని మండల యూత్ కన్వీనర్ డాక్టర్.కె.శ్రీనివాసులు, సర్పంచ్ తేజశ్వణీ, నాయకులు పట్ట భద్రులను కోరారు. బుధవారం రాప్తాడు నియోజకవర్గం అనంతరూరల్‌మండలంలోని కక్కలపల్లి కాలనీ పంచాయితీ లోని సచివాలయం3 పరిధీలో రవీంద్రరెడ్డి భార్య హరిత,స్థానిక నాయకులతో కలసి పశ్చిమరాయలసీమ పట్టభద్రుల వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెండ్డికి మద్దతూగా ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించి గ్రామంలోని పట్టభద్రులను మొదటీ ప్రాధాన్యత ఓటు వెన్నపూస రవీంద్రరెడ్డికి వేచి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హరీష్‌రెడ్డి,ప్రతా ప్‌రెడ్డి, అన్న,భాష,వలీ,రెడ్డెప్ప,వెంకీ, చంద్రమౌళి, కృష్ణ, సాయి,నవీన్,

04ATP08_04ATP08.qxd 08-03-2023 PM 11:31 Page 1

మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి - జడ్పి చైర్‌పర్సన్ గిరిజమ్మ

అనంతపురం న్యూటౌన్, మార్చి 8 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్-257 అనంతపురం జిల్లా ఆధ్వర్యంలో బుధవారం ఉపాధ్యాయ భవన్‌లో మహిళా సాధికారత సమాజ సంస్కృతి అనే అంశంపై మహిళా దినోత్సవం సందర్భంగా ఎపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ హాజరై ప్రసంగిస్తూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, నిత్య జీవితంలో ఎదుర్కొంటున్న వివక్షతలను సున్నితంగా వివరిస్తూ వాటిని ఎదుర్కొనే పరిష్కారాలను తెలుపుతూ మహిళ సాధికారత సాధించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని కావున మహిళ సాధికరత కొరకు మనం దరం పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత, శశికళ, ప్రభావతి, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో 200 మంది ఉపాధ్యాయునీలకు ముఖ్య అతిథులతో మెమెంటో, శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సుభద్ర, శ్రీదేవి, అంజలి, హేమావతి, జయంతి, కవిత, అరుణ, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

పెట్టుబడిదారుల సదస్సు విజయం పట్ల హర్షం

గుంతకల్లు టౌన్, మార్చి 8 ప్రభాతవార్త

విశాఖపట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పెట్టుబడిదారుల సదస్సు విజయం పట్ల ఎమ్మెలే వై.వెంకటరామిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ మూడు రోజుల పాటు విశాఖలో ఏర్పాటు చేసిన గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ ద్వారా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సామర్థ్యం మరింత పెంచిందన్నారు. దేశంలోనే రాష్ట్రం అత్యున్నత రాష్ట్రంగా ఎదగబోతోందన్నారు. పెట్టుబడిదారులకు అనువైన రాష్ట్రంగా వుండడంతో పెట్టుబడి పెట్టడానికి ముందుకు రావడం జరిగిందన్నారు. ప్రధానంగా విశాఖ నగరంలో అత్యధిక పెట్టుబడులు పెట్టబోతున్నారన్నారు. 348 పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయని వాటి విలువ దాదాపు 13 లక్షల కోట్లు వుంటుందని తెలిపారు. దీంతో దాదాపు 6 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. సదస్సు విజయవంతం కావడంతో ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక పోతున్నాయన్నారు. పచ్చ మీడియాను అడ్డుపెట్టుకుని లేనిపోని అబండాలు వేస్తున్నారని ఆరోపించారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇంతమంది పెట్టుబడిదారులను ఆహ్వానించలేదన్నారు. అలాగే మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్ని రంగాల్లో వారికి రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రోత్సహిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు దేవేంద్రప్ప, కౌన్సిలర్లు లింగన్న, నాయకులు వాల్మీకి మోహన్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

అనంతపురం న్యూటౌన్, మార్చి 8 ప్రభాతవార్త

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నగరం లో రుద్రంపేట సమీపంలో ఉన్న మనో ఫంక్షన్‌హాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ శాఖ డిఐజి ఎన్.మాధవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...మహిళానే తొలి గురువు అని, పిల్లలకు సంస్కరణ తో కూడిన విద్యను అందించాలన్నారు. అందులో తొలి ప్రయత్నం తల్లిదే ఉండాలన్నారు. గురువు చెప్పింది వింటే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. 1857లో మహిళలకు కనీసం ఓటు హక్కు కూడా ఉండేది కాదని, ఓటు హక్కు, సమాన వేతనం కోసం ఉద్యమం ప్రారంభం అయిందని, తర్వాత హక్కుల కోసం పోరాటం జరిగిందన్నారు. 1914 మార్చి 8న హక్కులు సాధించిన గుర్తుగా అప్పటి నుంచి నేటి వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. మన పిల్లలకు సంస్కరణతో కూడిన విద్యను అందించాలని, అందుకు తొలి ప్రయత్నం తల్లి చేయాలన్నారు. మహిళాలు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఆ తర్వాత కేకు కట్ చేశారు. ఆ కేకు మధ్యలో నుంచి ఫోటోలు భయటకు తీయడం అందరిని ఆకట్టుకుంది. అనంతరం వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. అదే విధంగా సన్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా డిఆర్ క్రిష్ణకుమారి, కదిరి సబ్ రిజిస్ట్రార్ శిరిష, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మహిళా ఉద్యోగులు పదుల సంఖ్యలో పాల్గొన్నారు.

బీసీ వేల్ఫేర్ ఆధ్వర్యంలో : నగరంలోని బీసీ స్టడీ సర్కిల్‌లో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ వేల్ఫేర్ డీడీ ఖుష్బూ కొఠారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...మహిళాలు ఎందులోను తక్కువ కాదన్నారు. పురుషులతో సమానంగా ఉద్యోగం చేస్తూ ఇంట్లో పనులు కూడా చేస్తున్నామన్నారు. మహిళ ఉద్యోగులకు ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారిస్తానన్నారు. అలాగే కేకు కట్ చేశారు. అనంతరం వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. అందులో గెలుపొందిన వారితో పాటు పాల్గొన్న వారికి కూడా బహుమతులను అందజేశారు. డీడీతో పాటు ఏబీసీడబ్ల్యూవోలు సుభాషిణి, రంగమ్మ, మస్తాన్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ హాస్టల్ వార్డెన్ల సంఘం జిల్లా అధ్యక్షులు మారుతి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ నాయుడు, మహిళా వార్డెన్లు, వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఐజి ఎన్.మాధవి

డిడిని సన్మానిస్తున్న ఏబిసీడబ్ల్యూవోలు, వార్డెన్లు, సిబ్బంది

చెన్నకేశవుని వేడుకల్లో పాల్గొన్న పెద్దారెడ్డి..!

: రాతి దూలం పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రి, మార్చి 8,ప్రభాతవార్తః యాడికిలో వెలసిన శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి బుధవారం పాల్గొన్నారు. ఆలయంలో శోభాయమానంగా వెలుగొందుతున్న శివకేశవులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, అర్చకులు ఆయనకు స్వాగతం పలికి, శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. చాలా శక్తివంతమైన చెన్నకేశవుని ఆశీస్సులు మండల ప్రజలందరికీ ఉండాలని, స్వామివారి ఉత్సవాలను ఎంతో భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా, ఉల్లాసంగా నిర్వహించిన గ్రామపెద్దలు బొంబాయి రమేష్ నాయుడు, బాలా రమేష్ బాబు, ఆలయ కమిటీ సభ్యులు, నిర్వహకులందరూ అభినందనీయులని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం ప్రధాన రహదారిలో నిర్వహించిన రాతి దూలం పోటీలను ప్రారంభించి రైతులు, చూపరుల్లో ఆయన ఉత్సాహం నింపారు.ఈ కార్యక్రమాల్లో ఆయన వెంట నాయకులు కాసా చంద్రమోహన్, బ్రహ్మానందరెడ్డి, రామేశ్వరరెడ్డి, సజ్జలదిన్నె రాజు, అవుకు రాజు, నరసాపురం రామాంజినేయులురెడ్డి, శివప్రసాద్, చైతన్య, మల్లికార్జున, తదితరు ఉన్నారు.

చెన్నకేశవుని ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

రాతిదూలం పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

పెద్దారెడ్డి పాదయాత్ర హర్షించతగ్గ విషయం

- ప్రజాసంక్షేమయాత్రలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

పెద్దపప్పూరు, మార్చి 8 ప్రభాతవార్త

తాడిపత్రి నియోజకవర్గంలో ఇప్పటికే రెండు దఫాలుగా గడపగడపకు కార్యక్రమాన్ని పూర్తి చేసుకుని పాదయాత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం హర్షించతగ్గ విషయమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి అభినందించారు. మండలంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపట్టిన ప్రజా సంక్షేమయాత్రకు బుధవారం ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని చిక్కేపల్లి, నామనాంకపల్లి గ్రామాల్లో పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పెద్దపప్పూరు మండలంలో గ్రామాల్లోని పంట పొలాలు పచ్చగా కనిపిస్తున్నాయన్నారు. దశాబ్దాల తరువాత మండలంలో వున్న ముచ్చుకోట రిజర్వాయర్, చాగల్లు, పెండేకల్లుకు నీరు రావడంతో పంటలు పండించుకుని ఆనందంగా వున్నామని రైతులు చెబుతున్నారన్నారు. ఫ్యాక్షన్‌తో అట్టుడికిన తాడిపత్రి ప్రాంత గ్రామాల్లో పెద్దారెడ్డి పాదయాత్ర నిర్వహిస్తూ ప్రశాంత వాతావరణం నెలకొల్పారన్నారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా వున్న ఈ కాలంలో గ్రామాల్లో అభివృద్ధి కనిపిస్తోందన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీఅశ్వత్థం ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఉపాధిహామి కౌన్సిలర్ సభ్యులు వేమనాథ్‌రెడ్డి, ఎంపిపి రామ్మూర్తిరెడ్డి, జెడ్‌పిటిసి రమాదేవి, వైస్ ఎంపిపి బొందలదిన్నె రామిరెడ్డి, జిల్లా పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి రవిప్రసాద్‌రెడ్డి, యోగేశ్వర్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, నాగిరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, శివయ్య, కేశవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి , మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

మేము సైతం పాదయాత్రకు - చిత్తం చూపిన చిత్రం..!

తాడిపత్రి / పెద్దపప్పూరు, మార్చి 8, ప్రభాతవార్తః నియోజకవర్గంలోని పెద్దపప్పూరు మండలంలో తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపట్టిన ప్రజా యాత్ర నేటి(గురువారం)తో ముగియ నుంది. 9వ రోజు ఆయన సాగించిన పాదయాత్ర చిక్కేపల్లిలో ప్రారంభమై నామనాకం పల్లి,షేక్‌పల్లి మీదుగా ధర్మాపురం గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా చోటు చేసుకున్న కొన్ని సంఘటనలు ఆకట్టుకున్నాయి. 'ప్రభాతవార్త' కంట పడిన కొన్ని చిత్రాలు ఆయా సంఘటనల్లో పాలుపంచుకున్న వారి చిత్తం ఏంటో తెలిపేలా ఉండటం విశేషం.

ఎంతో మంది మహిళలకు పసుపు కుంకాలు లేకుండా చేసిన చరిత్ర వైసిపి నాయకులది

(మొదటి పేజీ తరువాయి) ఆ రోజుల్లోనే సమాన ప్రాధాన్యం ఇవ్వాలని వారికి సింహభాగం ఫలాలు అందే విధ:గా చేసిన నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. ఆ తర్వాత తెలుగుదేశ పార్టీ అధినేత చంద్రబాబు కూడా మహిళలకు అధిక ప్రాధాన్యమిస్తూ వచ్చారన్నారు. ఇటీవల వైసీపీ ఆకతాయిలు పరిటాల రవిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల పరిటాల సునీత తీవ్రంగా స్పందించారు. పరిటాల రవి గురించి మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. మరోవైపు పోలీసులు ఇలా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నా వారి మీద ఎలాంటి చర్యలు తీసుకోరని మాలాంటి వారు సమావేశాన్ని నిర్వహించుకుంటే అడ్డుకుంటారని విమర్శించారు. ముఖ్యమంత్రి ఇంటి సమీపం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మహిళలపై నేరాలు జరుగుతున్నా కఠిన చర్యలు తీసుకోవడం లేదని అలాంటప్పుడు నేరస్తుల్లో ఏం భయం ఉంటుందని ప్రశ్నించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు పూర్తిగా అన్యాయం జరుగుతోందని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో అమలయ్యే అనేక సంక్షేమ కార్యక్రమాలు, ఇప్పుడు ఒకటి కూడా అమలు కావడం లేదని అన్నారు. జాకీ పరిశ్రమ రాప్తాడు నియోజకవర్గంలో వచ్చి ఉంటే సుమారు 6వేల మందికి ఉపాధి లభించేదన్నారు. కానీ ఎమ్మెల్యే సోదరుల బెదిరింపుల వల్ల ఆపరిశ్రమ పోయిందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి ఉంటేనే మహిళలకు న్యాయం జరుగుతుందని అన్నారు. మహిళా లోకం ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించాలని పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు.

వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి..!

- ఓట్ల తొగింపుపై బూత్ స్థాయిలో విచారణచేసి వాస్తవ నివేదిక అందించండి - భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి విజయం వచ్చే ఎన్నికలకు నాంది పలకాలి - ఉరవకొండ ఎమ్మెల్యే, ప్రజా పద్దుల కమిటీ చైర్మెన్ పయ్యావుల కేశవ్ - కౌకుంట్లలో వజ్రకరూరు, విడపనకల్లు మండలాల బూత్ కన్వీనర్లకు శిక్షణ

ఉరవకొండ, మార్చి 8 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గడిచిన నాలుగేళ్లుగా కొనసాగుతున్న విధ్వంసకర, నిరంకుశ పాలన, వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారి సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ చైర్మెన్ పయ్యావుల కేశవ్ సూచించారు. మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల గ్రామంలో బుధవారం నియోజకవర్గంలోని వజ్రకరూరు, విడపనకల్లు మండలాలకు చెందిన టీడీపీ బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జ్‌లకు ఓటర్ల జాబితాపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ బూత్‌స్థాయిలో ఓటర్ల జాబితాపై కన్వీనర్లు, పార్టీ నాయకులకు సంపూర్ణ అవగాహన ఉండాలని 2019 ఓటర్ల జాబితాలో పేర్లు ఉండి ఇప్పుడు చనిపోయారనో లేక యువతులు పెళ్లి చేసుకొని ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారనో తొలగించిన ఓట్లపై ప్రత్యేక దృష్టి పెట్టి వాస్తవిక నివేదికను సిద్ధం చేయాలన్నారు. టీడీపీకు అనుకూలంగా ఉన్నవారి ఓట్లను తొలగించినట్లు తెలుస్తోందని సమగ్ర విచారణ చేయాలని కేంద్ర ఎన్నికల సంఘానికి కచ్చితమైన ఆధారాలతో రెండవ పిర్యాదును సిద్ధం చేస్తున్నామన్నారు. ఓటర్ల జాబితాను ఆషామాషీగా తీసుకోవద్దని ఎన్నికల్లో ఓటర్ల జాబితానే కీలకం కాబట్టి ఒక్క ఓటు కోల్పోకూడదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి పక్షపాతం లేకుండా అమలు చేస్తున్నామంటున్న సంక్షేమ పథకాల్లో ఎన్నో లోటుపాట్లు ఉన్నాయని వాటిని ప్రజలకు వివరించాలన్నారు. వై.ఎస్.జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత పాలనకంటే ప్రతిపక్ష పార్టీలను టార్గెట్ చేయడంపైనే దృష్టి కేంద్రీకరించారని ఏవేవో జీఓలు తెచ్చి గొంతు నొక్కాలని చూస్తున్నారని వాపోయారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉండివుంటే హంద్రీ నీవా కాలువ వెడల్పు, జీబీసీ ఆధునికీకరణ, పెండింగ్ పనులు పూర్తి అయి, సామూహిక బిందు సేద్యం అమలై నియోజకవర్గంలో దాదాపు 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందేదన్నారు. జగన్ ప్రభుత్వంలో చేతివృత్తులు దారుణంగా దెబ్బతిన్నాయని వారితోపాటు రైతులు, చేనేతలు, నిరుద్యోగులు, ఉద్యోగులు ఇలా అన్నివర్గాల పక్షాణ త్వరలో ప్రత్యక్ష పోరాటాలు చేద్దామని ఇందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల పార్టీ కన్వీనర్లు నూతేటి వెంకటేశ్వర్లు, పాల్తూరు మారయ్య, తదితరులు పాల్గొన్నారు.

శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, పీఏసీ చైర్మెన్ పయ్యావుల కేశవ్

హాజరైన వజ్రకరూరు, విడపనకల్లు బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జులు

ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

- హాజరైన ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి - 1,000 మందికి పరీక్షలు, 150 మంది శస్త్రచికిత్సలకు ఎంపిక - ట్రస్టు ఆధ్వర్యంలో రోగులు, సహాయకులకు భోజన వసతి

ఉరవకొండ, మార్చి 8 ప్రభాతవార్త

దివంగత ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే శ్రీ వశికేరి గోపీనాథ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శాంతిరామ్ ఆసుపత్రి వారి సహకారంతో పట్టణంలోని స్థానిక కణేకల్లు రోడ్డులోని శ్రీ వాణి విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం జరిగిన ఉచిత కంటి, గుండె ఆపరేషన్లు, మోకాలు, భుజము, మెడిమ సమస్యలకు శస్త్ర చికిత్స మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన కనిపించింది. ట్రస్టు చైర్మెన్ వశికేరి రమేష్, వైస్ చైర్మెన్, ఉరవకొండ మేజర్ పంచాయతీ 15వ వార్డు సభ్యుడు వశికేరి మల్లికార్జున, కోశాధికారి వశికేరి మహేష్, వజ్రకరూరు జెడ్పీటీసీ వశికేరి తేజేశ్వరిల ఆధ్వర్యంలో జరిగిన వైద్య శిబిరాన్ని మధ్యాన్నం ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సందర్శించారు. ట్రస్టు ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను ఆయన కొనియాడి నిర్వాహకులను అభినందించారు. వైద్య శిబిరానికి పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి 1,000 మందికి పైగా వివిధ వ్యాధులతో బాధపడుతున్న రోగులు రాగా వారికి శాంతిరామ్ ఆసుపత్రికి చెందిన ఐ స్పెషలిస్టు సురేష్ నేతృత్వంలోని బృందం కంటి పరీక్షలతోపాటు ఫాస్టింగ్ బ్లడ్ షుగర్, లిపిడ్ ప్రొఫైల్ (కొలెస్ట్రాల్ టీజీఎల్, హెచ్‌డీఎల్, ఎల్‌డీఎల్, వీడీఎల్), ఇ.సి.జి, 2డి ఎకో, టి.యం.టి పరీక్షలు నిర్వహించింది. ఈ సందర్భంగా 150 మంది కంటి రోగులను శుక్లం ఆపరేషన్లకై ఎంపికచేసి వారిని ప్రత్యేక వాహనంలో నంద్యాల తరలించారు. మిగిలిన రోగులకు మందులను పంపిణీ చేశారు. ఆపరేషన్ల అనంతరం రోగులను ఉరవకొండకు చేర్చడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. వైద్య శిబిరానికి వచ్చిన రోగులు, వారి సహాయకులకు వశికేరి రమేష్ బ్రదర్స్ ఆధ్వర్యంలో భోజన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చందా చంద్రమ్మ, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, సర్పంచ్ మీనుగ లలిత, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, వైసీపీ పట్టణ అధ్యక్షుడు సి.ఓబులేసు, మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య, వాణి విద్యా నికేతన్ కరెస్పాండెంట్ రఘురాములు, వార్డు సభ్యులు చేజాల ప్రభాకర్, గురికాల ఓబుళమ్మ, రేణుకమ్మ, ఎంపీటీసీలు ఈడిగ ప్రసాద్, ఏడీసీసీ బ్యాంకు డైరెక్టర్ బ్యాళ్ల ప్రసాద్, వైసీపీ నాయకులు జోగి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

రోగులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకుందాం

- వైఎస్ఆర్‌సిపి నాయకుడు తోపుదుర్తిచంద్రశేఖర్‌రెడ్డి పిలుపు

అనంతపురం, మార్చి 8 ప్రభాతవార్త బ్యూరో

రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డిని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి స్థానానికి పోటీ చేస్తున్న రామచంద్రారెడ్డిని గెలపించుకుందామని వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం రామగిరి మండలం గరిమేకలపల్లి పంచాయితీలో చంద్రశేఖర్‌రెడ్డి పర్యటించారు. ఎమ్మెల్సీని గెలిపించి ముఖ్యమంత్రికి బహుమతిగా ఇద్దామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీమండల కన్వీనర్ రమేష్, ఎంపిపి బోయ కరెన్న, జడ్పి టిసి గోసే నాగార్జున, స్థానిక సర్పంచు సిద్దన్న, ఎంపిటిసి రాములక్మి, అగ్రి బోర్డు మెంబర్ జిలకర నరసింహారెడ్డి, కొత్తపల్లి జనార్ధన్, మండల ఎంపి టిసిలు, సర్పంచులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యాలు

నేటి నుండి శ్రీలక్ష్మీవెంకటరమణస్వామి బ్రహ్మోత్సవాలు

యల్లనూరు, మార్చి 8 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కోటవీధిలో వెలసిన శ్రీలక్ష్మీవెంకటరమణస్వామి బ్రహ్మోత్సవాలు గురువారం నుండి ప్రారంభం కానున్నట్లు ఇఒ శోభారాణి తెలిపారు.

ఈ ఉత్సవాలు 10 రోజుల పాటు జరగనున్నాయి. ఇందులో భాగంగా గురువారం అంకురార్పణం, ధ్వజారోహణము, 10న శుక్రవారం స్వామివారు సింహవాహనంపై భక్తులకు దర్శనమివ్వనున్నారు. 11న శనివారం శేషవాహనం, 12న హనమద్‌వాహనము, 13న గరుడవాహనము, 14న రాత్రి కల్యాణోత్సవం, 15న రథోత్సవము, 16న అశ్వవాహనం, 17న పూర్ణాహుతి, వసంతోత్సవము, హంసవాహనము, 18న ఏకాంతోత్సవముతో స్వామివారి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు మండలం నుండేకాకుండా ఇతర మండలాలు, జిల్లాల నుండి పెద్దఎత్తున భక్తులు హాజరు కానున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించారు.

రసవత్తరంగా పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి) సునాయాసంగా గెలుస్తామని వైసీపీ వారు భావిస్తున్నారు. ఉద్యోగుల సమస్యలపై తాజాగా ఉద్యోగ సంఘాల నాయకులతో ప్రభుత్వం చర్చలు జరిపి ఈ నెలాఖరులోగా సమస్యలు పరిష్కరిస్తామని చెప్పడం కూడా తమకు ప్లస్ పాయింట్ అని వైసిపి వారు అంచనా వేస్తున్నారు.

ప్రభుత్వ వ్యతిరేక ఓటు తమకు అనుకూలమంటున్న టీడీపీ అభ్యర్థి రాంగోపాల్ రెడ్డి :

రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి బరిలో దిగిన రాంగోపాల్‌రెడ్డిని (కడపజిల్లా) ముఖ్యంగా పులివెందుల నియోజకవర్గం రాంగోపాల్‌రెడ్డి పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఎమ్మెల్సీ టికెట్టు ఇచ్చినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గెలుపుకోసం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు విస్తృతంగా పర్యటిస్తున్నారు. పార్టీ పరిశీలకులు కూడా నియోజకవర్గాల్లో తిరుగుతున్నారు. వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక ఓటు తమకు అనుకూలంగా పని చేస్తుందని టిడిపి వర్గాలు భావిస్తున్నాయి. జీతాలు ఆలస్యంగా రావడం, ప్రభుత్వ ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలు చేయడం, అటెండెన్స్‌కు కొత్త పద్ధతి ప్రవేశ పెట్టడం, తదితర కారణాల వల్ల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి గెలుపుకు ఉద్యోగులు, టీచర్లు ఓట్లు వేస్తారని టీడీపీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. నియోజకవర్గాల బాధ్యులు టీడీపీ అభ్యర్థి గెలుపుకోసం తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు.

పిడిఎఫ్ అభ్యర్థిగా పోతుల నాగరాజు : వామపక్ష పార్టీలు బలపరుస్తున్న పిడిఎఫ్ అభ్యర్థిగా పోతుల నాగరాజు బరిలో నిలిచారు. అనంతపురంకి చెందిన నాగరాజు ఉపాధ్యాయ వృత్తికి స్వచ్ఛంద పదవీ విరమణ చేసి 2007లో ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేశాడు. ఆ ఎన్నికల్లో మెజార్టీ ఓట్లు సాధించి 3వ స్తానంలో నిలిచాడు. మొదటి ప్రాధాన్యత గల 100 ఓట్లు ఎక్కువగా వచ్చి ఉంటే ఎన్నికల్లో గెలిచే వాడినని నాగరాజు తన సన్నిహితుల వద్ద చెబుతున్నాడు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న ఫ్రంట్‌గా పిడిఎఫ్‌కు పేరుంద